Karur Vysya Bank
Smart way to bank

అత్యంత ముఖ్యమైన నిబంధనలు & షరతులు

KVB క్రెడిట్ కార్డులు

A. ఫీజులు మరియు ఛార్జీలు:

1. జాయినింగ్ ఫీజులు, వార్షిక ఫీజులు మరియు యాడ్ ఆన్ కార్డ్ ఫీజులు:

కార్డ్ వేరియంట్		జాయినింగ్ ఫీజు	యాన్యువల్ ఫీజు	యాన్యువల్ ఫీజు మినహాయింపు నిబంధన	యాన్యువల్ ఫీజు మినహాయింపు నిబంధన -2వ సంవత్సరం & ఆ తర్వాత నుండి	జాయినింగ్ ఫీజు- యాడ్ ఆన్ కార్డ్
రిటైల్ క్రెడిట్ కార్డ్	Visa Platinum	ఏమీలేదు	రూ. 599/-	1వ సంవత్సరానికి మాఫీ చేయబడింది	గత సంవత్సరం క్యాష్ విత్‌డ్రాయల్ కాకుండా కనీస రిటైల్ ఖర్చులు ₹1.00 లక్షలు	రూ. 200/-
	Visa Signature	ఏమీలేదు	రూ. 999/-		గత సంవత్సరం క్యాష్ విత్‌డ్రాయల్ కాకుండా కనీస రిటైల్ ఖర్చులు ₹3.00 లక్షలు	
కార్పోరేట్ క్రెడిట్ కార్డ్	Visa Platinum	ఏమీలేదు	రూ. 1000/-		వర్తించదు	

గమనిక: పైన పేర్కొన్నవి ప్రతి కార్డ్ వేరియంట్‌కు వర్తించే ప్రామాణిక ఫీజులు. కాలానుగుణంగా నిర్దిష్ట ప్రమోషనల్ పథకాల కింద కార్డులను అందించినప్పుడు ఇవి వేరుగా ఉండవచ్చు.

2. ఫైనాన్స్ చార్జీలు:

కార్డ్ వేరియంట్		పొడిగించిన క్రెడిట్‌పై బకాయి ఉన్న వడ్డీ		నగదు అడ్వాన్సులపై వడ్డీ	
		నెలవారీ రేటు	వార్షిక రేటు	నెలవారీ రేటు	వార్షిక రేటు
రిటైల్ క్రెడిట్ కార్డ్	Visa Platinum	3.25%	39.00%	3.25%	39.00%
	Visa Signature				
కార్పోరేట్ క్రెడిట్ కార్డ్	Visa Platinum	2.95%	35.40%	2.95%	35.40%
వడ్డీ లేని గ్రేస్ పీరియడ్		15-45 రోజులు (రిటైల్ కొనుగోళ్లకు మాత్రమే వర్తిస్తుంది మరియు మునుపటి నెల బకాయి పూర్తిగా చెల్లించబడితే)			

3. ఇతర ఫీజులు మరియు చార్జీలు:

	రిటైల్ క్రెడిట్ కార్	కార్పోరేట్ క్రెడిట్ కార్డ్
క్యాష్ అడ్వాన్స్ లిమిట్	క్రెడిట్ పరిమితిలో 40%	క్రెడిట్ పరిమితిలో 10%
EMI/BT ప్రాసెసింగ్ ఫీజులు	రూ. 300 లేదా లోన్ అమౌంట్‌లో 1%లలో ఏది ఎక్కువైతే అది	వర్తించదు
EMI/BT ఫోర్‌క్లోజర్ ఫీజులు	అసలు బకాయిపై 3%	వర్తించదు
క్యాష్ విత్‌డ్రాయల్ చార్జీలు	ప్రతి లావాదేవికి రూ.300/- లేదా ట్రాన్సాక్షన్ మొత్తంలో 1%లలో, ఏది ఎక్కువైతే అది	రూ.100/- లేదా విత్‌డ్రా చేసిన నగదులో 2%లలో, ఏది ఎక్కువైతే అది

Version 2.0 Dated 04th March - 25

Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు)		
మొత్తం బకాయిలు	**రిటైల్**	**కార్పొరేట్**
200 కన్నా తక్కువ	ఏమీలేదు	రూ. 500/-
200-500	రూ. 100/-	
501-2500	రూ. 300/-	
2501-10000	రూ. 500/-	
10001 -25000	రూ. 800/-	
25001 మరియు అంతకన్నా ఎక్కువ	రూ. 1000/-	
ఓవర్ లిమిట్ ఛార్జీలు	ఓవర్ లిమిట్ మొత్తంపై 2.5%, కనీసం రూ.500/-లకు లోబడి	రూ. 500/-
పేమెంట్ రిటర్న్స్ ఛార్జీలు	మొత్తం బకాయిలో 2% కనీస రూ.450/- లకు లోబడి	రూ. 500/-
బ్రాంచ్ వద్ద క్యాష్ పేమెంట్ ఫీజు	రూ. 100/-	
Minimum Amount Due (కనీస బకాయి మొత్తం) (MAD)	మొత్తం బకాయిలో 5% (కనీసం రూ.200/-) + వర్తించే అన్ని పన్నులు + EMI (EMI ఆధారిత ప్రొడక్ట్ విషయంలో) + OVL మొత్తం (ఏదైనా ఉంటే). ఇది స్టేట్‌మెంట్‌లో Minimum Amount Due(కనీస బకాయి మొత్తం)గా సూచించబడుతుంది	మొత్తం బకాయిలో 5 % (కనీసం రూ.100/-) + వర్తించే అన్ని పన్నులు + EMI (EMI ఆధారిత ఉత్పత్తి విషయంలో) + OVL మొత్తం (ఏదైనా ఉంటే). ఇది స్టేట్‌మెంట్‌లో Minimum Amount Due (కనీస బకాయి మొత్తం)గా సూచించబడుతుంది
అద్దె ఛార్జీలు	అద్దె చెల్లింపుల కోసం 1% సర్వీస్ ఛార్జ్	
చెల్లింపు గడువు తేదీలు	ప్రతి నెల 5వ, 10వ, 15వ, 20వ మరియు 25వ తేదీలు	ప్రతి నెల 20వ తేదీ
బిల్లింగ్ తేదీ	చెల్లింపు గడువు తేదీకి 15 రోజుల ముందు	
కార్డ్ రీప్లేస్మెంట్ ఫీజు (పోయిన, దొంగిలించబడిన లేదా డ్యామేజ్ అయిన కార్డులు)	రూ. 199/-	రూ. 500/-
కార్డ్ రీప్లేస్మెంట్ ఫీజు (మోసపూరిత ట్రాన్సాక్షన్, గడువు ముగిసిన తర్వాత తిరిగి జారీ చేయడం)	మాఫీ చేయబడింది	
విదేశీ లావాదేవీ ఫీజు	3.5% మార్కప్ ఫీజులు^^	
ఔట్‌స్టేషన్ చెక్ ఫీజు	మాఫీ చేయబడింది	
రైల్వే బుకింగ్/రద్దు - సర్‌చార్జ్	IRCTC / ఇండియన్ రైల్వేలు సూచించిన విధంగా	
ఫ్యూయల్ సర్‌చార్జ్ డిస్కౌంట్	బిల్లింగ్ సైకిల్ కోసం ట్రాన్సాక్షన్ విలువలో 1% గరిష్టంగా రూ.200/- (ఒకే ట్రాన్సాక్షన్ కోసం రూ.500 నుండి రూ.4,000/- మధ్య ఖర్చు చేసినవి)	బిల్లింగ్ సైకిల్ కోసం ట్రాన్సాక్షన్ విలువలో 2% గరిష్టంగా రూ.300/- (ఒకే ట్రాన్సాక్షన్ కోసం రూ.400/- నుండి రూ.4,000/- మధ్య ఖర్చు చేసినవి)
రివార్డ్ రిడెంప్షన్ ఫీజు	ప్రతి రిడెంప్షన్ అభ్యర్థనకు రూ.99/- (మొదటి రిడెంప్షన్‌కు కనీసం 2000 రివార్డ్ పాయింట్లు అవసరం, తదుపరి రిడెంప్షన్‌లకు కనీసం 800 రివార్డ్ పాయింట్లు అవసరం), క్లెయిమ్ చేయని రివార్డ్ పాయింట్లు 3 సంవత్సరాలకు ఒకసారి లేదా కనీస బకాయి మొత్తాన్ని 60 రోజుల కంటే ఎక్కువ కాలం పాటు చెల్లించని సందర్భాల్లో లాప్స్ అవుతాయి.	

ట్రాన్సాక్షన్స్ కోసం మొబైల్/ ఇమెయిల్ అలర్ట్ చార్జీలు	మాఫీ చేయబడింది
కార్డ్ హాట్ లిస్టింగ్ చార్జీలు	మాఫీ చేయబడింది
ఫిజికల్ స్టేట్‌మెంట్ ఛార్జీలు	వర్తించదు
గూడ్స్ & సర్వీస్ ట్యాక్స్ (వస్తువులు మరియు సేవల పన్ను)	అన్ని రకాల ఫీజులు మరియు చార్జీలకు వర్తిస్తుంది.

^^ ట్రా న్సాక్షన్స్ భారత కరెన్సీలో కాకుండా విదేశీ కరెన్సీలో జరిగితే, ఆ ట్రా న్సాక్షన్ భారత కరెన్సీలోకి మార్చబడుతుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌తో ట్రా న్సాక్షన్ సెటిల్ అయిన తేదీన మార్పిడి జరుగుతుంది, అది ట్రా న్సాక్షన్ జరిగిన తేదీ కాకపోవచ్చు. ట్రా న్సాక్షన్ యూఎస్ డాలర్లలో జరగని సందర్భంలో, చార్జ్ చేసిన మొత్తా న్ని యూఎస్ డాలర్లలోకి మార్చడం ద్వారా కన్వర్షన్ యూఎస్ డాలర్ల ద్వారా జరుగుతుంది, ఆపై యూఎస్ డాలర్ల మొత్తా న్ని భారతీయ రూపాయలలోకి మార్చడం ద్వారా జరుగుతుంది.

వర్తించే చట్టం ప్ర కారం నిర్దిష్ట రేటు అవసరమైతే తప్ప, యూఎస్ డాలర్ నుండి భారత రూపాయలకు మార్పిడి రేటు VISA, MasterCard or AMEX అందించిన రేట్ల వద్ద ఉంటుంది, సందర్భాన్ని బట్టి, సెటిల్మెంట్ తేదీన, అటువంటి ట్రా న్సాక్షన్స్ కోసం కరెన్సీ కన్వర్షన్ ఫ్యాక్టర్ అసెస్‌మెంట్ (ప్ర స్తుతం 3.50%) ద్వారా ఇది పెంచబడుతుంది.

కస్టమర్‌కు కనీసం ఒక నెల ముందుగా తెలియజేయడం ద్వారా, కాలానుగుణంగా ఏవైనా ఛార్జీలు లేదా ఫీజులను మార్చడానికి లేదా సముచితమని భావించే ఏవైనా కొత్త ఛార్జీలు లేదా ఫీజులను ప్ర వేశపెట్టేందుకు బ్యాంకు అధికారం కలిగి ఉంటుంది.

4. వడ్డీ రహిత వ్యవధి:

వడ్డీ రహిత వ్యవధి బిల్లింగ్ సైకిల్ ప్రా రంభ తేదీ నుండి 45 రోజులకు మించకూడదు. మీ కార్డ్‌పై చెల్లింపు గడువు తేదీ అనేది స్టేట్‌మెంట్ తేదీ నుండి 15 రోజులుగా ఉండవచ్చు (దయచేసి మీ ఖచ్చితమైన చెల్లింపు గడువు తేదీ కోసం మీ స్టేట్‌మెంట్‌ను తనిఖీ చేయండి). కాబట్టి ఫ్రీ క్రె డిట్ పీరియడ్ 15-45 రోజుల వరకు ఉండవచ్చు.

వడ్డీ రహిత వ్యవధి గణనకు వివరణాత్మక ఉదాహరణ:
ఫిబ్ర వరి 11 నుండి మార్చి 10 వరకు గల ఒక స్టేట్‌మెంట్ కోసం చెల్లింపు గడువు మార్చి 25. మీరు మీ మునుపటి నెల బకాయిలను పూర్తిగా చెల్లించారని అనుకుంటే, అప్పుడు వడ్డీ రహిత వ్యవధి (ఇంట్రె స్ట్ ఫ్రీ పీరియడ్) ఇలా ఉంటుంది:
ఫిబ్ర వరి 12వ తేదీ నాటి కొనుగోలుకు, వడ్డీ రహిత వ్యవధి ఫిబ్ర వరి 12 నుండి మార్చి 25 వరకు అంటే 42 రోజులు మరియు మార్చి 2వ తేదీ నాటి ఏవైనా కొనుగోళ్లకు, వడ్డీ రహిత వ్యవధి మార్చి 2 నుండి మార్చి 25 వరకు = 24 రోజులుగా ఉంటుంది.
అందువల్ల, కొనుగోలు తేదీని బట్టి వడ్డీ రహిత వ్యవధి మారవచ్చు. అయితే, చెల్లింపు గడువు తేదీలోపు మొత్తం బకాయి మొత్తా న్ని చెల్లించకపోతే, వడ్డీ రహిత వ్యవధి ఉండదు. నగదు అడ్వాన్సుల కోసం, ట్రా న్సాక్షన్ తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు వడ్డీ వసూలు చేయబడుతుంది.

5. ఫైనాన్స్ ఛార్జీలు:

మీరు మునుపటి బిల్లు మొత్తా న్ని గడువు తేదీన లేదా అంతకుముందే పూర్తిగా చెల్లించకపోతే మీకు రోజువారీ సంచిత ప్రా తిపదికన వడ్డీ విధించబడుతుంది. ట్రా న్సాక్షన్ తేదీ నుండి సెటిల్మెంట్ తేదీ వరకు వడ్డీ విధించబడుతుంది. ట్రా న్సాక్షన్ తేదీ నుండి సెటిల్మెంట్ తేదీ వరకు నగదు అడ్వాన్స్‌లపై వడ్డీ వసూలు చేయబడుతుంది. గడువు తేదీ తర్వాత అందుకున్న పూర్తి చెల్లింపు కోసం ఒకవేళ అది తరువాతి స్టేట్‌మెంట్ తేదీకి ముందే అందుకున్నా కూడా దానికి వడ్డీ విధించబడుతుంది. మీరు పాక్షిక చెల్లింపు చేస్తున్నప్పటికీ, మీరు ప్ర స్తుత స్టేట్‌మెంట్‌లోని బకాయిలను పూర్తిగా చెల్లింపు గడువు తేదీన లేదా అంతకు ముందే చెల్లించినట్లయితే, అప్పుడు పూర్తి చెల్లింపు తేదీ వరకు ప్ర స్తుత స్టేట్‌మెంట్‌లోని మొత్తం బకాయిలపై వడ్డీ విధించబడుతుంది. అలా వసూలు చేయబడిన వడ్డీ తదుపరి స్టేట్‌మెంట్‌లో కనిపిస్తుంది.

ఉదాహరణకు: ఫిబ్ర వరి 25 చెల్లింపు గడువు తేదీ మరియు చెల్లించవలసిన మొత్తం బ్యాలెన్స్ రూ.5,000/-. మార్చి 10న రూ.5,000/- చెల్లింపు జరిగింది. తదుపరి స్టేట్‌మెంట్‌లో రూ.5,000/- కోసం ఎన్ని రోజులకు వడ్డీ బిల్ చేయబడుతుంది.

వడ్డీ గణన యొక్క ఉదాహరణ:

వడ్డీ ఛార్జీలను లెక్కించే పద్ధతిని ఈ క్రింది ఉదాహరణ వివరిస్తుంది:

కింద ఇవ్వబడిన పట్టికలో, మునుపటి నెల స్టేట్‌మెంట్ యొక్క పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లింపు గడువు తేదీనే చెల్లించారు మరియు ఎటువంటి బకాయి లేదని అనుకుందాం. స్టేట్‌మెంట్ తేదీ ప్రతి నెల 10వ తేదీ. ఈ అంచనాలను బట్టి, వడ్డీని ఈ క్రింది విధంగా లెక్కిస్తారు:

ఉదాహరణ 1 - రిటైల్ క్రెడిట్ కార్డుల కోసం

రోజువారీ వడ్డీ రేటు = (3.25%) *12/365 = 0.1068%	
2019, అక్టోబరు 5వ తేదీన కొనుగోలు	రూ. 2000/-
2019, అక్టోబర్ 10వ తేదీ నాటి స్టేట్‌మెంట్ ప్రకారం చెల్లించాల్సిన పూర్తి మొత్తం	రూ. 2000/-
2019, అక్టోబర్ 10వ తేదీ నాటి స్టేట్‌మెంట్ ప్రకారం చెల్లించాల్సిన కనీస మొత్తం	రూ. 200/-
చెల్లింపు గడువు తేదీ 2019, అక్టోబర్ 25	
2019, అక్టోబర్ 20వ తేదీన కొనుగోలు	రూ. 1000/-
2019, నవంబర్ 4వ తేదీన చెల్లింపు	రూ. 1000/-
2019, నవంబర్ 10వ తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో, ఈ క్రింది వడ్డీ ఛార్జీలు విధించబడతాయి.	
a) రూ.2,000/- లకు 30 రోజుల వడ్డీ (అక్టోబర్ 5 నుండి నవంబర్ 3 వరకు)	64.10
b) రూ.1,000/-లకు 7 రోజుల వడ్డీ (నవంబర్ 4 నుండి నవంబర్ 10 వరకు)	7.48
c) రూ.1,000/- లకు 22 రోజుల వడ్డీ (అక్టోబర్ 20 నుండి నవంబర్ 10 వరకు)	23.5
నవంబర్ 10వ తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో చార్జ్ చేసిన మొత్తం వడ్	95.08

ఉదాహరణ 2 - కార్పొరేట్ క్రెడిట్ కార్డుల కోసం

రోజువారీ వడ్డీ రేటు = (2.95%)*12/365 = 0.09698%	
2019, అక్టోబర్ 5వ తేదీన కొనుగోలు	రూ. 2000/-
2019, అక్టోబర్ 10వ తేదీనాటి స్టేట్‌మెంట్ ప్రకారం చెల్లించాల్సిన పూర్తి మొత్తం	రూ. 2000/-
2019, అక్టోబర్ 10వ తేదీనాటి స్టేట్‌మెంట్ ప్రకారం చెల్లించాల్సిన కనీస మొత్తం	రూ. 100/-
చెల్లింపు గడువు తేదీ 2019, అక్టోబర్ 25	
2019, అక్టోబర్ 20వ తేదీన కొనుగోలు	రూ. 1000/-
2019, నవంబర్ 4వ తేదీన చెల్లింపు	రూ. 1000/-
2019, నవంబర్ 10వ తేదీ స్టేట్‌మెంట్ ప్రకారం, ఈ క్రింది వడ్డీ ఛార్జీలు విధించబడతాయి.	
a) రూ.2,000/- లకు 30 రోజుల వడ్డీ (అక్టోబర్ 5 నుండి నవంబర్ 3 వరకు)	58.19
b) రూ.1,000/-లకు 7 రోజుల వడ్డీ (నవంబర్ 4 నుండి నవంబర్ 10 వరకు)	7.48
c) రూ.1,000/- లకు 22 రోజుల వడ్డీ (అక్టోబర్ 20 నుండి నవంబర్ 10 వరకు)	21.33
నవంబర్ 10వ తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో విధించబడిన మొత్తం వడ్డీ	87.00

ప్రతి నెలా కనీస చెల్లింపు మాత్రమే చేయడం వల్ల మీ బకాయి బ్యాలెన్స్‌పై వడ్డీ చెల్లింపుతో పాటు సంవత్సరాల పాటు రీపేమెంట్ చేయాల్సి వస్తుంది.

Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు) (LPC):

చెల్లింపు గడువు తేదీ నాటికి కనీస బకాయి మొత్తాన్ని చెల్లించని సందర్భంలో Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు) వర్తిస్తాయి.

Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు) గణనకు వివరణాత్మక ఉదాహరణ:

పైన పేర్కొన్న ఉదాహరణలో కనీస చెల్లింపు మొత్తం రూ.200/- లను, చెల్లింపు గడువు తేదీ (అక్టోబర్ 25), గ్రేస్ తేదీ (అక్టోబర్ 28 వరకు) లోపు చెల్లిస్తే, ఎటువంటి లేట్ పేమెంట్ ఛార్జీలు విధించబడవు. కనీస బకాయి మొత్తం లేదా కనీస బకాయి రూ.200 చెల్లించకపోతే, దిగువ పట్టిక ప్రకారం లేట్ పేమెంట్ ఛార్జీలు విధించబడతాయి.

Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు)		
పూర్తి బకాయి మొత్తం	**రిటైల్ క్రెడిట్ కార్డ్**	**కార్పొరేట్ క్రెడిట్ కార్డ్**
200 కన్నా తక్కువ	ఏమీలేదు	రూ. 500/-
200-500	రూ. 100/-	
501-2500	రూ. 300/-	
2501-10000	రూ. 500/-	
10001 -25000	రూ. 800/-	
25001 మరియు అంతకన్నా ఎక్కువ	రూ. 1000/-	

అందువల్ల, చెల్లింపు గడువు తేదీ నాటికి మీరు చెల్లించాల్సిన కనీస బకాయి మొత్తం కంటే తక్కువగా లేదా కనీసం రూ. 200 కంటే తక్కువగా చెల్లింపు చేసినా కూడా ఈ ఛార్జీ వర్తిస్తుంది. Late Payment Charges (ఆలస్య చెల్లింపు ఛార్జీలు) పై GST కూడా వర్తిస్తుంది.

ఓవర్ – లిమిట్ ఫీజు:

సేవా చిహ్నంగా, కార్డుదారుడు క్రెడిట్ పరిమితిని మించి చేసే కొన్ని ట్రాన్సాక్షన్స్‌ను బ్యాంక్ ఆమోదించవచ్చు, ఇలాంటి సందర్భాల్లో రిటైల్ మరియు కార్పొరేట్ క్రెడిట్ కార్డులపై క్రెడిట్ పరిమితికి మించి వినియోగించిన మొత్తంలో 2.50% (కనీసం రూ. 500 వరకు లోబడి) ఓవర్ – లిమిట్ ఫీజు విధించబడుతుంది. ఫీజులు లేదా వడ్డీ ఛార్జీల కారణంగా ఓవర్-లిమిట్ స్థితి ఏర్పడవచ్చు.

నగదు విత్‌డ్రాల్ ఫీజు:

కార్డు హోల్డర్ క్రెడిట్ కార్డ్ దరఖాస్తు సమయంలో ఎంచుకున్న వారి వినియోగ ప్రాధాన్యతను బట్టి, పేర్కొన్న ATM(ల) వద్ద కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ అనుకూలతకు అనుగుణంగా భారతదేశంలో లేదా విదేశాలలో గల ATMల నుండి నగదు విత్‌డ్రా కోసం కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చు. అటువంటి అన్ని విత్‌డ్రాయల్స్‌పై ట్రాన్సాక్షన్ ఫీజు విధించబడుతుంది మరియు తదుపరి స్టేట్‌మెంట్‌లో కార్డుదారుని బిల్‌లో ఆ మొత్తం చేర్చబడుతుంది.

EMI / BT బ్యాలెన్స్‌ను రిటైల్ క్రెడిట్ కార్డ్‌కు బదిలీ చేయడం:

EMI / BT లోన్ మొత్తాన్ని equated monthly installment (సమాన నెలవారీ వాయిదా) (EMI)గా మార్చబడుతుంది మరియు ఇది ప్రతి నెలా సాధారణ క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లో వినియోగదారుని బిల్లులో చేర్చబడుతుంది. అపరాధ రుసుము విధించకుండా ఉండేందుకు వినియోగదారులు బిల్ చేయబడిన EMI మొత్తంలో 100% తిరిగి చెల్లించాలి. కస్టమర్ 60 రోజుల కంటే ఎక్కువ కాలం పాటు EMI మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, మిగిలిన EMI / BT అసలు బకాయిని రిటైల్ బకాయి బ్యాలెన్స్‌కు బదిలీ చేస్తారు మరియు లోన్ ఆటోమెటిక్‌గా ప్రీ-క్లోజ్ చేయబడుతుంది. ఆ తర్వాత మిగిలిన బకాయి బ్యాలెన్స్‌కు రిటైల్ ప్లాన్ ఫీజులు మరియు ఛార్జీలు వర్తిస్తాయి.

B. విత్‌డ్రాల్ పరిమితులు

1. క్రెడిట్ లిమిట్:

ఇది కార్డుదారునికి కేటాయించిన పరిమితి. అన్ని ట్రాన్సాక్షన్స్, ఫీజులు మరియు ఛార్జీలతో కలిపి మొత్తం బకాయిలు ఈ పరిమితిని మించకూడదు. కార్పొరేట్ విషయంలో, క్రెడిట్ పరిమితి వ్యక్తిగత కార్పొరేట్ క్రెడిట్ కార్డుదారుల మధ్య విభజించబడుతుంది, దీనిని కార్పొరేట్ కార్డుదారులకు వివిధ మొత్తాలుగా కేటాయించవచ్చు. కార్డుదారులకు కేటాయించిన వ్యక్తిగత క్రెడిట్ పరిమితి అనేది మొత్తం కార్పొరేట్‌కు కేటాయించిన క్రెడిట్ పరిమితిని మించకుండా కార్పొరేట్ బాధ్యత వహిస్తుంది.

2. క్యాష్ లిమిట్ (నగదు పరిమితి):

నగదు పరిమితి క్రెడిట్ పరిమితిలో ఒక భాగంగా ఉంటుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ మేరకు, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ ఎప్పటికప్పుడు తెలియజేయు నిబంధనల ప్రకారం నగదు పరిమితిని కార్డ్ సభ్యునికి అందుబాటులో ఉంచుతుంది.

3. అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి:

ఏ సమయంలోనైనా అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి అంటే కేటాయించిన క్రెడిట్ పరిమితికి మరియు ఆ సమయంలో కార్డుపై గల బకాయిల మధ్య వ్యత్యాసం అవుతుంది. యాడ్-ఆన్ కార్డుదారు(లు) ప్రాథమిక కార్డుదారునికి కేటాయించిన ఈ క్రెడిట్ పరిమితిని పంచుకుంటారు.

4. అందుబాటులో ఉన్న నగదు పరిమితి:

ఎప్పుడైనా అందుబాటులో ఉన్న నగదు పరిమితి అనేది, ఆ సమయంలో కార్డుపై కేటాయించిన నగదు పరిమితికి మరియు బకాయి ఉన్న నగదు బ్యాలెన్స్ మధ్య వ్యత్యాసాన్ని సూచిస్తుంది.

5. అంతర్జాతీయ పరిమితి:

అంతర్జాతీయ పరిమితి అనేది అంతర్జాతీయ వినియోగం కోసం వినియోగదారునికి కేటాయించిన పరిమితి. మీరు అంతర్జాతీయ ట్రాన్సాక్షన్స్ ప్రారంభించాలని/నిలిపివేయాలని లేదా అంతర్జాతీయ ట్రాన్సాక్షన్స్ కోసం క్రెడిట్ పరిమితిని పెంచాలని/తగ్గించాలని కోరుకుంటే, మీరు దాని కోసం బ్యాంక్ కస్టమర్ కాంటాక్ట్ సెంటర్/మొబైల్ బ్యాంకింగ్‌ను సంప్రదించవచ్చు.

రూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ మేరకు కార్డ్ సభ్యుని క్రెడిట్ పరిమితి మరియు క్యాష్ విత్‌డ్రాయల్ పరిమితిని నిర్ణయిస్తుంది (యాడ్-ఆన్ కార్డ్ సభ్యులు ప్రాథమిక కార్డ్ సభ్యునికి ఉన్న పరిమితిని పంచుకుంటారు). క్రెడిట్ పరిమితి అంటే నిర్దిష్ట వ్యవధిలో క్రెడిట్ కార్డ్ ద్వారా వినియోగించుకోగల గరిష్ట మొత్తం. ఈ పరిమితులు ఖచ్చితంగా కార్డ్ డెలివరీ సమయంలో మరియు నెలవారీ స్టేట్‌మెంట్‌ల ద్వారా కార్డ్ సభ్యునికి తెలియజేయబడతాయి. స్టేట్‌మెంట్ జనరేషన్ సమయానికి అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితిని కూడా నెలవారీ స్టేట్‌మెంట్‌లో భాగంగా అందిస్తారు. క్యాష్ అడ్వాన్స్ పరిమితి అనేది కార్డ్ సభ్యుడు తన క్రెడిట్ కార్డ్ ఖాతా ద్వారా ఉపయోగించుకోగలిగేదిగా కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ నిర్వచించిన లేదా సూచించిన గరిష్ట నగదు లేదా దానికి సమానమైన నగదు. నగదు పరిమితి కార్డ్ సభ్యుని క్రెడిట్ పరిమితిలో భాగంగా ఉంటుంది. వర్తించే నగదు అడ్వాన్స్ పరిమితిని తెలుసుకోవడానికి దయచేసి ఛార్జీల షెడ్యూల్‌ను చూడండి.

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ కార్డ్ సభ్యుని క్రెడిట్ కార్డ్ ఖాతాను కాలానుగుణంగా సమీక్షిస్తుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ, అంతర్గత ప్రమాణాల ఆధారంగా కార్డ్ సభ్యుని క్రెడిట్ పరిమితిని తగ్గించవచ్చు. బ్యాంక్ దీని గురించి కార్డ్ సభ్యునికి వెంటనే SMS/ఇమెయిల్ ద్వారా తెలియజేస్తుంది, ఆపై రాతపూర్వకంగా నిర్ధారణను అందిస్తుంది.

క్రెడిట్ పరిమితిని పెంచాలని కోరుకునే కార్డ్ సభ్యుడు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌కు లేఖ రాసి, కార్డ్ సభ్యుడు/ల ఆదాయాన్ని నిర్ధారించే ఆర్థిక పత్రాలను అందించడం ద్వారా దరఖాస్తు చేయవచ్చు. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ ప్రకారం మరియు అందించిన అటువంటి కొత్త పత్రాల ఆధారంగా, కార్డ్ సభ్యుని క్రెడిట్ పరిమితిని పెంచవచ్చు.

క్రెడిట్ కార్డును ఉపయోగించడం అనేది కాలానుగుణంగా మంజూరు చేయబడిన క్రెడిట్ పరిమితులను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది.

C. బిల్లింగ్

1. బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లు - కాలానుగుణత మరియు పంపే విధానం:

కార్డ్‌ను ఉపయోగించడం వల్ల కలిగే అన్ని ఛార్జీలు మరియు కార్డ్ ఖాతాకు వర్తించే అన్ని ఛార్జీల కోసం కార్డ్ సభ్యులందరికీ నెలవారీ ప్రాతిపదికన బిల్ చేయబడుతుంది. అయితే, గత నెలలో ఖాతాలో ఎటువంటి బకాయిలు మరియు ట్రాన్సాక్షన్స్ లేని కాలానికి స్టేట్‌మెంట్ రూపొందించబడకపోవచ్చు. మా రికార్డుల ప్రకారం బిల్లింగ్ స్టేట్‌మెంట్ నెలవారీగా కస్టమర్ ఇమెయిల్‌కు పంపబడుతుంది. భౌతిక స్టేట్‌మెంట్ కోసం కస్టమర్ అభ్యర్థిస్తే, మా రికార్డుల ప్రకారం, భౌతిక స్టేట్‌మెంట్ కోసం ఛార్జీల షెడ్యూల్‌కు అనుగుణంగా ఛార్జీలను వసూలు చేయడం ద్వారా పోస్ట్ ద్వారా కస్టమర్‌లకు పంపబడుతుంది.

బిల్లింగ్ తేదీలు - చెల్లింపు గడువు తేదీకి 15 రోజుల ముందు

చెల్లింపు గడువు తేదీలుs – రిటైల్ క్రెడిట్ కార్డులకు ప్రతి నెల 5, 10, 15, 20 మరియు 25 తేదీలు మరియు కార్పొరేట్ క్రెడిట్ కార్డులకు ప్రతి నెల 20వ తేదీ

రిటైల్ క్రెడిట్ కార్డుదారుల కోసం కస్టమర్ కేర్ లేదా సమీపంలోని ఏదైనా KVB శాఖలను సంప్రదించడం ద్వారా వారి సౌలభ్యం ప్రకారం కనీసం ఒక్కసారైనా క్రెడిట్ కార్డ్ యొక్క బిల్లింగ్ సైకిల్‌ను సవరించుకునే అవకాశం కల్పించబడుతుంది.

2. చెల్లించాల్సిన కనీస మొత్తం:

విధించిన అన్ని ఛార్జీలను వెంటనే చెల్లించాల్సిన బాధ్యతకు భంగం కలగకుండా, గడువు తేదీ నాటికి స్టేట్‌మెంట్‌లో సూచించిన Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) (MAD) ని మాత్రమే చెల్లించే అవకాశాన్ని కార్డ్ సభ్యుడు వినియోగించుకోవచ్చు. Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) (MAD) అనేది పూర్తి బకాయి ఉన్న మొత్తంలో 5% {కనీసం రూ.200/- + వర్తించే అన్ని పన్నులు + EMI (EMI ఆధారిత ప్రొడక్ట్ విషయంలో) + OVL మొత్తం (ఏదైనా ఉంటే)} లేదా కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ ప్రకారం నిర్ణయించే ఇతర మొత్తం. వాయిదాల ద్వారా ఏదైనా రీపేమెంట్ జరిగితే, స్టేట్‌మెంట్ వ్యవధిలో చెల్లించాల్సిన వాయిదా మొత్తం Minimum Amount Due (కనీస మొత్తం బకాయి)కి జోడించబడుతుంది. ఒకవేళ పూర్తి బకాయి మొత్తం అనేది క్రెడిట్ లేదా నగదు పరిమితి కంటే ఎక్కువగా ఉంటే, క్రెడిట్ లేదా నగదు పరిమితికి మించిన మొత్తం కూడా Minimum Amount Due (కనీస మొత్తం బకాయి)కి జోడించబడుతుంది. మునుపటి స్టేట్‌మెంట్‌లలో చెల్లించని Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) కూడా Minimum Amount Due (కనీస మొత్తం బకాయి)కి జోడించబడుతుంది. Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) చెల్లించినప్పటికీ, చెల్లింపు గడువు తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లించకపోతే దానిపై వడ్డీ వసూలు చేయబడుతుంది.

కస్టమర్ క్రెడిట్ కార్డ్ చెల్లింపు గురించి ఆటో డెబిట్ సౌకర్యం కోసం నమోదు చేసుకుని, Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) ఎంపికను ఎంచుకున్నట్లయితే, గడువు తేదీకి ముందు కస్టమర్ ఎటువంటి మొత్తాన్ని చెల్లించకపోతే అది గడువు తేదీన అమలు చేయబడుతుంది. గడువు తేదీకి ముందు కస్టమర్ Minimum Amount Due (కనీస మొత్తం బకాయి) కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించినట్లయితే, అప్పుడు తక్కువ చెల్లించిన మొత్తం డెబిట్ చేయబడుతుంది. గడువు తేదీకి ముందు కస్టమర్ Minimum Amount Due (కనీస మొత్తం బకాయి)కి సమానమైన లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించినట్లయితే, కస్టమర్ ఖాతా నుండి అదనపు మొత్తం డెబిట్ చేయబడదు.

రతి నెలా కనీస చెల్లింపు మాత్రమే చేయడం వల్ల రీపేమెంట్ సంవత్సరాలుగా సాగుతుంది మరియు తత్ఫలితంగా మీ బకాయిపై వడ్డీ చెల్లింపు చేయాల్సి వస్తుంది.

మర్చంట్ రిఫండ్/క్యాష్ బ్యాక్/EMIగా మార్చబడిన ట్రాన్సాక్షన్స్ కారణంగా క్రెడిట్/రద్దు చేయబడిన ట్రాన్సాక్షన్స్/రివర్సల్స్/ప్రమోషనల్ క్యాష్ బ్యాక్ క్రెడిట్ కార్డు యొక్క బకాయిల చెల్లింపుగా పరిగణించబడవు.

కార్డు సభ్యుడు కార్డు బకాయి కంటే అదనపు మొత్తం చెల్లింపు చేస్తే, కార్డు ఖాతాలో క్రెడిట్ బ్యాలెన్స్ ఉంటుంది. ఇది కార్డుపై తదుపరి ట్రాన్సాక్షన్స్ కోసం సర్దుబాటు చేయబడుతుంది. అయితే, ఈ అదనపు క్రెడిట్ మొత్తంపై వడ్డీని పొందడం సాధ్యపడదు.

3. చెల్లింపు విధానం:

కార్డు బకాయిలపై మీ నుండి అందుకున్న చెల్లింపులు అన్ని పన్నులు, ఫీజులు మరియు ఇతర ఛార్జీలు, వడ్డీ ఛార్జీలు, EMIలు, నగదు అడ్వాన్సులు, కొనుగోళ్లు మరియు బ్యాలెన్స్ బదిలీకి ఆ క్రమంలో సర్దుబాటు చేయబడతాయి. మీరు అన్ని చెల్లింపులను భారత

రూపాయల్లో మాత్రమే చేయాలి.

కార్డుదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మరియు బ్యాంక్ అధికారం ఇచ్చిన పద్ధతుల ద్వారా కాకుండా ఇతర పద్ధతుల ద్వారా చెల్లింపులు చేయవద్దు.

కార్డ్ ఖాతాకు చెల్లింపులు ఈ కింది ఏవైనా మార్గాలలో చేయవచ్చు:

- **నగదు:** కార్డ్ సభ్యులు కార్డ్ చెల్లింపు కోసం కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఏదైనా శాఖలో నగదు జమ చేయవచ్చు. శాఖలలో ఇటువంటి చెల్లింపుల కోసం ప్రతి చెల్లింపు ట్రాన్సాక్షన్‌పై రూ.100 ఫీజు వసూలు చేయబడుతుంది.
- **చెక్కు/డ్రాఫ్ట్:** కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ పేరుతో మొబైల్ నంబర్ మరియు కార్డు నంబరు 91-XXXXXXXXXX XXXX లోని చివరి 4 అంకెలతో చెక్ లేదా డ్రాఫ్ట్ తయారు చేసి, డ్రాప్ బాక్స్‌లు అందుబాటులో ఉన్న ఏదైనా కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్/ATM లొకేషన్‌లోని కలెక్షన్ బాక్స్‌లో వేయండి. కస్టమర్ క్రెడిట్ కార్డ్ బకాయిలకు చెక్కు ద్వారా చెల్లింపు చేసి ఉంటే, చెక్కు మొత్తానికి సమానమైన క్రెడిట్ పరిమితి చెక్కు రియలైజేషన్ తర్వాత మాత్రమే విడుదల చేయబడుతుంది.
- **ఆటో-డెబిట్:** కార్డ్ సభ్యులు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌లో సేవింగ్స్ ఖాతా/ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాను కలిగి ఉంటే, ప్రతి నెలా చెల్లింపు గడువు తేదీన అటువంటి ఖాతా నుండి చెల్లింపును డెబిట్ చేయమని రాతపూర్వకంగా సూచన ఇవ్వడం ద్వారా అతను/ఆమె సేవింగ్స్ ఖాతా/ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా ద్వారా నేరుగా చెల్లింపు చేయవచ్చు.
- **NEFT/RTGS:** NEFT/RTGS ఉపయోగించి మీ ఇతర బ్యాంక్ సేవింగ్స్ ఖాతాల నుండి మీ కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ బకాయిలను చెల్లించండి. IFSC - KVBL0001907
- **IMPS:** క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపును 16-అంకెల వర్చువల్ నంబర్‌తో చేయడానికి, ఇది "కార్డుతో అనుబంధించబడిన 91 + 10-అంకెల మొబైల్ నంబర్ + వాస్తవ క్రెడిట్ కార్డ్ నంబర్ యొక్క చివరి 4 అంకెలు" మరియు "IFSC - KVBL0001907" కలయికగా ఉంటుంది. క్రెడిట్ కార్డ్ చెల్లింపులను ఆమోదించడానికి ఇది ఉపయోగపడుతుంది.
- **డిలైట్ యాప్:** క్రెడిట్ కార్డ్‌లు -> బిల్లు చెల్లింపు -> చెల్లింపు మొత్తాన్ని ఎంపిక చేయండి -> సెలెక్ట్ పేమెంట్ ఆప్షన్ -> సమర్పించండి
- **ఇంటర్నెట్ బ్యాంకింగ్:** కార్డ్ సభ్యులు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌లో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉంటే, అతను లేదా ఆమె కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.kvb.co.in కు లాగిన్ అవ్వండి. యూజర్ క్రెడెన్షియల్‌తో ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లోకి లాగిన్ అవ్వండి, క్రెడిట్ కార్డ్‌లు -> పే బిల్ (బిల్లు చెల్లించండి) -> సెలెక్ట్ పేమెంట్ అమౌంట్ (చెల్లింపు మొత్తాన్ని ఎంపిక చేయండి) -> సెలెక్ట్ పేమెంట్ ఆప్షన్ (చెల్లింపు ఆప్షన్ ఎంపిక చేయండి) -> సబ్మిట్ (సమర్పించండి) ను అనుసరించండి.
-

4. బిల్లింగ్ వివాదాల పరిష్కారం:

స్టేట్‌మెంట్‌లో సూచించిన ఛార్జీలతో కార్డ్ సభ్యులు విభేదిస్తే, స్టేట్‌మెంట్ అందిన 30 (ముప్పై) రోజుల్లోపు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క కరస్పాండెన్స్ చిరునామాకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి, లేనిచో స్టేట్‌మెంట్‌లో సూచించిన అన్ని ఛార్జీలు సక్రమంగా ఉన్నాయని భావించబడుతుంది.

5. బ్యాంక్ పూర్తి పోస్టల్ చిరునామా:

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సెంట్రల్ ఆఫీస్, ఈరోడ్ రోడ్, కరూర్, తమిళనాడు - 639002.

6. కస్టమర్ కేర్ సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్, ఇమెయిల్-ఐడి మరియు ప్రత్యేక టెలిఫోన్ నంబర్, ఫిర్యాదుల పరిష్కార అధికారుల సంప్రదింపు వివరాలు

మీరు ఈ క్రింది ఏవైనా మార్గాలలో బ్యాంకును సంప్రదించవచ్చు.

- టోల్ ఫ్రీ నంబర్ – 1800 419 6500
- హెల్ప్‌లైన్ (భారతదేశం వెలుపల) : +91 044-69045000 (స్థానిక కాల్ ఛార్జీలు వర్తిస్తాయి).
- ఇమెయిల్ - creditcardsupport@kvbmail.com
- ఫిర్యాదుల పరిష్కార అధికారి - Head – Credit Card, The Karur Vysya Bank Ltd, Credit card Cell, Consumer Banking Department, Ground Floor, Elnet Software city, Rajiv Gandhi Salai, Taramani, Chennai - 600113.

మాతో మీరు జరిపిన అన్ని సంభాషణల్లో, దయచేసి మీ కస్టమర్ ID లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ నంబర్ యొక్క చివరి 4 అంకెలను సూచించండి.

D. డిఫాల్ట్ మరియు పరిస్థితులు

1. కార్డుదారులను డిఫాల్టర్‌గా నివేదించడానికి నోటీసు వ్యవధితో సహా పూర్తి విధానం:

బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లో సూచించిన తేదీ నాటికి కార్డ్ సభ్యుడు కనీస మొత్తాన్ని చెల్లించకపోతే, దానిని డిఫాల్ట్‌గా పరిగణిస్తారు. డిఫాల్ట్ అయితే, బ్యాంక్ డిఫాల్ట్ నివేదికను క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలకు లేదా చట్టబద్ధత గల ఇతర ఏజెన్సీలకు ఫార్వార్డ్ చేయవచ్చు. చెల్లింపు గడువు తేదీ మరియు బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లో సూచించిన బిల్లింగ్ తేదీ మధ్య కాల వ్యవధిని కార్డ్ సభ్యుడిని డిఫాల్టర్‌గా నివేదించడం కోసం నోటీసు వ్యవధిగా పరిగణిస్తారు. క్రెడిట్ కార్డ్ సౌకర్యాలను నియంత్రించే నిబంధనలు మరియు షరతులు అనుబంధ కార్డుదారులకు కూడా వర్తిస్తాయి. 6 నెలల కంటే ఎక్కువ కాలం పాటు బకాయి ఉన్న కార్డుదారులను 'ఉద్దేశపూర్వక డిఫాల్టర్'గా నివేదిస్తారు

2. డిఫాల్ట్ నివేదికను ఉపసంహరించుకునే విధానం మరియు బకాయిలు చెల్లించిన తర్వాత డిఫాల్ట్ నివేదికను ఉపసంహరించుకునే వ్యవధి:

CICలు సూచించిన ఫార్మాట్‌లో ప్రతి పక్షం రోజులకు ఒకసారి, బ్యాంక్ కార్డ్ సభ్యుల డేటాను Credit information companies (క్రెడిట్ సమాచార సంస్థలు) (CICs) లిమిటెడ్‌కు సమర్పిస్తుంది. ఈ డేటాలో కార్డుదారులు, డిఫాల్టర్లు మరియు సాధారణ ఖాతాదారుల రీపేమెంట్ స్థితి మరియు మునుపటి నెల క్రెడిట్ ఖాతాల కార్డ్ స్థితి ఉంటాయి. నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం, CICలు మరియు బ్యాంక్ వారు సేకరించిన/నిర్వహించిన క్రెడిట్ సమాచారాన్ని పక్షం రోజులకు ఒకసారి (అంటే, సంబంధిత నెల 15వ మరియు చివరి రోజు నాటికి) లేదా బ్యాంకులు మరియు CICల మధ్య పరస్పరం అంగీకారం మేరకు అంతకన్నా తక్కువ వ్యవధిలో క్రమం తప్పకుండా నవీకరించాలని నిర్దేశించబడింది. సంబంధిత నివేదిక సమర్పించిన పక్షం రోజుల తర్వాత ఏడు (7) క్యాలెండర్ రోజులలోపు బ్యాంకులు CICలకు ప్రతి పక్షం రోజులకు ఒకసారి క్రెడిట్ సమాచారాన్ని సమర్పించాలి. CICలు వారి డేటా అంగీకార నియమాల ప్రకారం, బ్యాంక్ నుండి క్రెడిట్ సమాచార డేటా అందిన ఐదు 5 క్యాలెండర్ రోజులలోపు దానిని తీసుకోవాల్సి ఉంటుంది, ఇది 2025, జనవరి 1 నుండి అమలులోకి వచ్చింది.

డిఫాల్టర్‌గా నివేదించబడిన తర్వాత కస్టమర్ తన బకాయిలను చెల్లించినట్లయితే, సెటిల్మెంట్ తేదీ నుండి ప్రతి పక్షం రోజులకు ఒకసారి బ్యాంక్ CICకి స్థితిని నవీకరిస్తుంది.

3. డీఫాల్ట్ విషయంలో రికవరీ విధానం:

డీఫాల్ట్ సందర్భంలో, పోస్ట్, ఫ్యాక్స్ మరియు టెలిఫోన్, ఎలక్ట్రానిక్ మెయిల్, SMS సందేశం ద్వారా ఫాలో-అప్‌లు చేయవచ్చు మరియు / లేదా ఫాలో-అప్‌ను గుర్తు చేసి బకాయిలను వసూలు చేయడానికి థర్డ్ పార్టీని నియమించుకోవచ్చు. క్రెడిట్ కార్డ్ ఆపరేషన్లు మరియు బకాయిల వసూలు మరియు సెక్యూరిటీ పాలసీని తిరిగి స్వాధీనం చేసుకోవడం కోసం బ్యాంకు మరియు అలా నియమించబడిన ఏదైనా థర్డ్ పార్టీలు కాలానుగుణంగా సవరించబడే బ్యాంకు యొక్క ఫెయిర్ ప్రాక్టీస్ కోడ్‌కు కట్టుబడి ఉండాలి.

KVB వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై తాత్కాలిక హక్కుకు వ్యతిరేకంగా జారీ చేయబడిన కార్డుపై ఉన్న బకాయి చెల్లింపు గడువు తేదీ నుండి 60 రోజుల వరకు చెల్లించబడకపోతే, ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను లిక్విడేట్ చేసి, కార్డుపై ఉన్న బకాయి మొత్తం, ఛార్జీలు మరియు వడ్డీని తిరిగి పొందే హక్కు KVBకి ఉంది. చెల్లింపు గడువు తేదీ నుండి 60 రోజుల వరకు చెల్లింపు జరగని రిటైల్ లేదా కార్పొరేట్ క్రెడిట్ కార్డ్ విషయంలో, OD/పొదుపు ఖాతా నుండి బలవంతంగా డెబిట్ చేయడానికి మరియు కార్డుపై ఉన్న బకాయి మొత్తం, ఛార్జీలు మరియు వడ్డీని తిరిగి పొందే హక్కు KVBకి ఉంది.

తాత్కాలిక హక్కు మరియు సెట్-ఆఫ్ హక్కు: చట్టం ద్వారా లేదా ఏదైనా ఇతర ఒప్పందం ప్రకారం అందించబడిన సెట్-ఆఫ్ హక్కు లేదా ఇతర హక్కులతో, KVB ఎలాంటి నోటీసు జారీ చేయకుండా, క్రెడిట్ కార్డ్ ఖాతాలోని బకాయిలను KVBతో క్రెడిట్ కార్డుదారుడు నిర్వహించే ఏవైనా ఇతర ఖాతా(లు)తో కలపవచ్చు లేదా ఏకీకృతం చేయవచ్చు మరియు ఈ ఒప్పందం ప్రకారం KVBకి క్రెడిట్ కార్డుదారుని యొక్క బాధ్యతను సంతృప్తి పరచడానికి లేదా అటువంటి ఇతర ఖాతా(ల) క్రెడిట్‌కు బకాయి ఉన్న ఏదైనా డబ్బును సెట్-ఆఫ్ చేయవచ్చు లేదా బదిలీ చేయవచ్చు.

కార్డు సభ్యుడు/కార్పొరేట్‌కు మంజూరు చేయబడిన ఏవైనా ఇతర క్రెడిట్ సౌకర్యాల కోసం కరూర్ వైశ్యా బ్యాంక్ పరిమితికి ఛార్జ్ చేయబడిన సెక్యూరిటీలు, KVB రిటైల్/కార్పొరేట్ క్రెడిట్ కార్డ్ కింద ఉన్న అన్ని బకాయిలను తీర్చిన తర్వాత మాత్రమే విడుదల చేయబడతాయి.

4. కార్డుదారుల మరణం/శాశ్వత వైకల్యం సందర్భంలో బకాయిల వసూలు:

కార్డు సభ్యుని వారసులు/నామినీలు/చట్టపరమైన వారసులకు బకాయిల చెల్లింపు మరియు బకాయిలకు సంబంధించిన సమాచారాన్ని గురించి తగినన్ని నోటీసులు ఇచ్చిన తర్వాత ఇది వర్తించే చట్టాలకు అనుగుణంగా ఉండాలి. ఏదైనా వర్తించే బీమా కవర్ నుండి లేదా కార్డుదారుని వారసులు/కార్యనిర్వాహకులు/నిర్వాహకుల నుండి కార్డు బకాయిలను తిరిగి పొందడంతో సహా, ఏదైనా కార్డ్ ఖాతా(ల) బకాయిలను తిరిగి పొందడానికి, చట్టం మరియు ఈక్విటీ ప్రకారం అందుబాటులో ఉన్న అన్ని కోర్సులను అనుసరించే హక్కు బ్యాంకుకు ఉంది.

5. కార్డుదారునికి అందుబాటులో ఉన్న ఏదైనా బీమా కవర్ మరియు నామినేషన్ వివరాలతో సహా పాలసీ యాక్టివేషన్ తేదీ

బీమా వివరాల కోసం, వర్తించే పక్షంలో, నిర్దిష్ట కార్డుపై కార్డ్ యాక్టివేషన్ తేదీ నుండి ఉచిత బీమా కవర్ యాక్టివేట్ చేయబడుతుంది. బీమా క్లెయిమ్‌లను పరిష్కరించే బాధ్యత పూర్తిగా బీమా కంపెనీపై ఉంటుంది మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ ఏ విధంగానూ దీనికి బాధ్యత వహించదు. బీమా కంపెనీ జారీ చేసిన బీమా పాలసీ నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా బీమా చేయబడిన వ్యక్తి నడుచుకుంటారు మరియు బీమా ఒప్పందం అనేది బీమా కంపెనీ మరియు బీమా చేయబడిన వ్యక్తికి మధ్య ఉంటుంది మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ మరియు బీమా చేయబడిన వ్యక్తికి మధ్య కాదు. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ కస్టమర్ పార్టిసిపేషన్ పూర్తిగా స్వచ్ఛందం మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ అందించే బ్యాంకింగ్ సేవల నిబంధనల మధ్య ప్రత్యక్ష లేదా పరోక్ష అనుసంధానం లేదు.

E. కార్డు సభ్యత్వం తొలగింపు/రద్దు /సరెండర్:

1. కార్డుదారుడు కార్డును సరెండర్/క్లోజ్ చేసే విధానం:

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్(ల) వాడకం ఖచ్చితంగా మారక నియంత్రణ నిబంధనలు, దేశ చట్టం లేదా కాలానుగుణంగా వర్తించే నియంత్రణ అథారిటీల ప్రకారం ఉంటుందని నేను/మేము అర్థం చేసుకున్నాము. ఫారెక్స్ ట్రేడింగ్, లాటరీ, బెట్టింగ్, జూదం, డేటింగ్ వంటి ట్రాన్సాక్షన్స్ కోసం ఈ కార్డు ఉపయోగించబడదు. వీటి గురించి నేను/మేము ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం నా/మా బాధ్యతగా తీసుకుంటాము మరియు అలా చేయడంలో ఏవిధంగానైనా విఫలమైతే, విదేశీ మారక నిర్వహణ చట్టం - 1999 లేదా దాని చట్టబద్ధమైన మార్పులు లేదా దాని పునరుద్ధరణ కింద చర్యలకు నేను/మేము బాధ్యత వహిస్తాము.

కార్డుదారుడు తన క్రెడిట్ కార్డ్ సౌకర్యాన్ని ఎప్పుడైనా రద్దు చేసుకోవాలనుకుంటే రాతపూర్వక అభ్యర్థన ద్వారా లేదా బ్యాంక్ కస్టమర్ కాంటాక్ట్ సెంటర్‌కు కాల్ చేయడం ద్వారా దాని గురించి అభ్యర్థించవచ్చు మరియు ఆపై కార్డు దుర్వినియోగాన్ని నివారించడానికి హోలోగ్రామ్, EMV చిప్ మరియు మాగ్నెటిక్ స్ట్రిప్ శాశ్వతంగా నాశనం అయ్యేలా కార్డును వికర్ణాలుగా ముక్కలు చేయాలని సూచించడమైనది. మీ బకాయిల మొత్తాలన్నీ వెంటనే చెల్లించాల్సి ఉంటుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ పేర్కొన్న కార్డ్ ఖాతాకు సంబంధించి చెల్లించాల్సిన అన్ని బకాయిలు మరియు బాకీ ఉన్న మొత్తాల చెల్లింపును స్వీకరించిన తర్వాత మాత్రమే రద్దు అమలులోకి వస్తుంది

2. పైన పేర్కొన్న వాటి కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌పై లింక్ అందించబడింది:

వెబ్‌సైట్: https://www.kvb.co.in/customerservice/feedback-form/

3. కార్డుదారుడు క్లోజింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి సంప్రదింపు వివరాలు - ఇమెయిల్-ఐడి, వ్యక్తిగత టెలిఫోన్ నంబర్:

ఇమెయిల్ ఐడి	**creditcardsupport@kvbmail.com**
టోల్ ఫ్రీ నంబర్	1800 419 6500
టెలిఫోన్ నంబర్	044-69045000 (స్థానిక కాల్ రేట్లు వర్తిస్తాయి)
బ్రాంచ్ బ్యాంకింగ్	సమీపంలోని ఏదైనా KVB శాఖలను/హోమ్ బ్రాంచ్‌ను సందర్శించండి

4. కార్డును ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉపయోగించకపోతే కార్డు ఖాతాను క్లోజ్ చేయడం కోసం విధానం

క్రెడిట్ కార్డును 1 (ఒక) సంవత్సర నిరంతర వ్యవధి పాటు ఉపయోగించకపోతే, కార్డు ఉపయోగంలో లేదని కార్డుదారునికి బ్యాంక్ తెలియజేస్తుంది మరియు అటువంటి సమాచారం ఇచ్చిన తేదీ నుండి 30 (ముప్పై) రోజుల్లోపు కార్డును ఉపయోగించడం ప్రారంభించాలని కార్డుదారుడిని అభ్యర్థిస్తుంది. కార్డుదారుడి నుండి ఎటువంటి సమాధానం రాకపోతే లేదా కార్డుదారుడు 30 (ముప్పై) రోజుల వ్యవధిలోపు కార్డును ఉపయోగించడం ప్రారంభించకపోతే, కార్డుదారుడు అన్ని బకాయిలను చెల్లించడానికి లోబడి, కార్డు ఖాతాను బ్యాంక్ మూసివేస్తుంది.

కార్డు వాడకంలో అసాధారణమైన మరియు అనుమానాస్పద ట్రాన్సాక్షన్స్ నమూనాలను బ్యాంక్ గమనించినట్లయితే, కార్డు ట్రాన్సాక్షన్ యొక్క నిజాయితీని ధృవీకరించడానికి బ్యాంక్ తన రికార్డులలో అందుబాటులో ఉన్న కస్టమర్ యొక్క రిజిస్టర్డ్ ఫోన్ నంబర్ ద్వారా కస్టమర్‌తో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నిస్తుంది. కస్టమర్‌తో సంప్రదింపులు జరపడంలో బ్యాంక్ విఫలమైతే, కార్డుదారుడి ప్రయోజనాల దృష్ట్యా మరియు భద్రతా కారణాల దృష్ట్యా బ్యాంక్ సహేతుకంగా అవసరమని భావిస్తే, తదుపరి నోటీసు లేకుండా కార్డు వినియోగాన్ని బ్యాంక్ పరిమితం చేయవచ్చు/రద్దు చేయవచ్చు.

కార్డు సభ్యుడు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులో డిఫాల్ట్ అయితే లేదా పొడిగించిన క్రెడిట్ పరిమితి దాటితే, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డుపై సౌకర్యాలను నిలిపివేయవచ్చు. ఒప్పందం ముగిసిన తర్వాత లేదా కార్డ్ ఖాతా నిలిపివేయబడినప్పుడు క్రెడిట్ కార్డును ఉపయోగించకూడదు. క్రెడిట్ కార్డు నియంత్రణ మార్గదర్శకాలు, నిబంధనలు మరియు షరతులు మరియు బ్యాంక్ యొక్క వర్తించే విధానాల ప్రకారం కార్డు ఉపయోగించబడుతుందని నిర్ధారించుకోవడానికి, ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో మంజూరు చేయబడిన పరిమితికి మించి క్రెడిట్ పరిమితిని అధికంగా ఉపయోగించడం, కొంతమంది ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద అసాధారణంగా లేదా అధికంగా వినియోగించడం, వ్యాపారితో కుట్ర మరియు/లేదా వ్యక్తిగతం కాని/వ్యాపార సంబంధిత అవసరాల కోసం ఉపయోగించడం, ఫీచర్లు/ఆఫర్లు/ప్రోగ్రామ్‌లను అధికంగా ఉపయోగించడం/దుర్వినియోగం చేయడం, అనవసరమైన రివార్డ్ పాయింట్లు/క్యాష్ బ్యాక్/ఇతర ప్రయోజనాలను కూడబెట్టుకోవడం వంటి ఇతర ప్రయోజనాలను పొందడం వంటి మోసాలను గుర్తించడం కోసం క్రెడిట్ కార్డ్ వినియోగంపై కాలానుగుణ తనిఖీలను నిర్వహించే హక్కు బ్యాంకుకు ఉంటుంది. వినియోగ విధానాల ఆధారంగా, వీటిలో దేనినైనా బ్యాంక్ అనుమానించినట్లయితే, బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌పై నిర్బంధ చర్య తీసుకోవచ్చు. అటువంటి చర్య తక్షణమే అమలులోకి వస్తుంది మరియు ఫీచర్లు/ప్రయోజనాలను ఉపసంహరించుటతో పాటు క్రెడిట్ కార్డ్‌ను పూర్తిగా రద్దు చేయడం కూడా ఇందులో భాగంగా ఉండవచ్చు. బ్యాంక్ అటువంటి చర్య తీసుకుంటే, క్రెడిట్ కార్డ్ మరియు జతచేయబడిన ఫీచర్లు/ప్రయోజనాలను తిరిగి పొందేందుకు బ్యాంక్ తగినవిగా భావించే సంతృప్తికరమైన రుజువును అందించాల్సిన బాధ్యత కస్టమర్‌పై ఉంటుంది. ఈ విషయంలో బ్యాంకుదే తుది నిర్ణయం మరియు కస్టమర్లు దానికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

చెల్లింపులను ఆలస్యం చేయడం, క్రెడిట్ పరిమితిని దాటడం లేదా చెక్కులు తిరిగి రావడం సహా వ్యాపార లేదా భద్రతాపరమైన కారణాల వల్ల కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ అవసరమని భావించిన సందర్భంలో ఎప్పుడైనా ముందస్తు నోటీసు లేకుండా కార్డు వాడకాన్ని రద్దు చేయవచ్చు.

రెడిట్ కార్డ్ ప్రోగ్రామ్ క్లోజర్ లేదా క్రెడిట్ కార్డ్ పునరుద్ధరణ సందర్భంలో, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ తన స్వంత విచక్షణ మేరకు కార్డ్ సభ్యుడు కలిగి ఉన్న ప్రస్తుత కార్డ్ రకానికి భిన్నమైన కార్డ్ రకాన్ని అందించే హక్కును కలిగి ఉంది. ఏ సమయంలోనైనా ఏదైనా క్రెడిట్ కార్డ్‌పై క్రెడిట్ పరిమితులు మరియు నగదు పరిమితులు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క స్వంత విచక్షణకు లోబడి ఉంటాయి. క్లోజ్ చేయడం/పునరుద్ధరణ సమయంలో అందించిన ఏదైనా రీప్లేస్మెంట్ కార్డు కోసం కార్డ్ దరఖాస్తు చెల్లుబాటు కొనసాగుతుంది.

F. కార్డు పోగొట్టుకోవడం/దొంగతనం/దుర్వినియోగం

1. కార్డు పోయినా/దొంగతనం జరిగినా/దుర్వినియోగం జరిగినా అనుసరించాల్సిన విధానం - కార్డు జారీ చేసిన వారికి తెలియజేసే విధానం

కార్డు పోయినా/దొంగిలించబడినా/దుర్వినియోగం జరిగినా, కస్టమర్ వెంటనే ఈ క్రింది మార్గాల ద్వారా అభ్యర్థనను పంపడం ద్వారా కార్డును హాట్‌లిస్ట్ చేయవచ్చు/బ్లాక్ చేయవచ్చు. మాతో మీ అన్ని కమ్యూనికేషన్లలో, దయచేసి మీ కస్టమర్ ID లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ నంబర్ యొక్క చివరి 4 అంకెలను సూచించండి.

ఛానెల్	వర్క్‌ఫ్లో/ సంప్రదింపు వివరాలు
మొబైల్ బ్యాంకింగ్	క్రెడిట్ కార్డులు -> నా కార్డులు (మై కార్డ్స్) > బ్లాక్ కార్డ్/ఫ్రీజ్ కార్డ్
నెట్ బ్యాంకింగ్	
హెల్ప్‌లైన్ నంబర్	కార్డును బ్లాక్ చేయడానికి పని దినాల్లో ఉదయం 10.00 నుండి సాయంత్రం 7.00 గంటల మధ్య ఈ క్రింది హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయండి **1800-419-6500 (టోల్ ఫ్రీ)** **044-69045000 (స్థానిక కాల్ రేట్స్ వర్తిస్తాయి)**
ఇ-మెయిల్	బ్యాంకు పని దినాలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 7:00 గంటల మధ్య creditcardsupport@kvbmail.com కు ఇమెయిల్ చేయండి.
బ్రాంచ్ బ్యాంకింగ్	సమీపంలోని ఏదైనా KVB శాఖలను సందర్శించండి

2. అనధికార ట్రా న్సాక్షన్స్ నివేదించడానికి మరియు కార్డును బ్లాక్ చేయడం ప్రారంభించడానికి వెబ్‌సైట్ లింక్, ఫోన్ బ్యాంకింగ్, SMS, ఇ-మెయిల్, IVR, ప్రత్యేక టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, సమీప శాఖకు నివేదించడం మొదలైనవి ఉపయోగించవచ్చు

కస్టమర్ ఏదైనా అనధికారిక ట్రా న్సాక్షన్ జరిగినట్లు అనుమానించినట్లయితే, తదుపరి అనధికారిక ట్రా న్సాక్షన్ లేదా దుర్వినియోగాన్ని నివారించడం కోసం కార్డ్ బ్లాక్ చేయడానికి సెక్షన్ F (1) లో పేర్కొన్న మార్గాల ద్వారా కస్టమర్ బ్యాంకుకు తెలియజేయాలి.

ప్రాథమిక లేదా ఏదైనా అదనపు క్రెడిట్ కార్డ్ ఎక్కడో పెట్టి మర్చిపోయినా, పోగొట్టుకున్నా, దొంగిలించబడినా, వికృతీకరించబడినా, గడువులోగా అందకపోయినా లేదా కార్డ్ సభ్యుని అనుమతి లేకుండా క్రెడిట్ కార్డ్ ఉపయోగించబడుతుందని అతను/ఆమె అనుమానించినా కార్డ్ సభ్యుడు వెంటనే కాల్ సెంటర్‌కు తెలియజేయాలి. అయితే, కార్డుదారుని అనుమతితో లేదా యాడ్-ఆన్ కార్డుదారుని అనుమతితో/లేకుండా కార్డు లేదా PINను పొంది దానిని దుర్వినియోగం చేసినా లేదా కార్డుదారు మోసపూరితంగా వ్యవహరించినా లేదా సహేతుకమైన జాగ్రత్త లేకుండా వ్యవహరించినా, అన్ని నష్టాలకు కార్డుదారుడు బాధ్యత వహిస్తాడు.

కార్డు పోయిందని నివేదించబడిన తర్వాత, కార్డు సభ్యుడు దానిని కనుగొంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదు మరియు బ్యాంకు ఆ కార్డును సస్పెండ్ చేస్తుంది.

కార్డు సభ్యుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో FIR దాఖలు చేయాలని దానివల్ల బ్యాంకు కోరినప్పుడల్లా దాని కాపీని చూపించవచ్చని కార్డు సభ్యుడికి సూచించడమైనది. దొంగతనం సహా కార్డు భద్రత మరియు కార్డును ఉపయోగించి జరిగే ట్రా న్సాక్షన్స్ కోసం కార్డ్ సభ్యుడు ప్రాథమికంగా బాధ్యత వహిస్తాడు. కార్డ్ పోవడం/దొంగిలించబడడం/డ్యామేజ్ అవడం గురించి నివేదించిన తరువాత జరిగే ట్రా న్సాక్షన్స్ కోసం కార్డ్ సభ్యుడు బాధ్యత వహించరు. కార్డు పోవడం/దొంగతనం/డ్యామేజ్/దుర్వినియోగం గురించి నివేదించిన తరువాత కార్డు పోవడం/దొంగతనం/డ్యామేజ్/దుర్వినియోగం గురించి నివేదించిన సమయానికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే, ఆ సమయాన్ని మరియు వివాదాస్పద ట్రా న్సాక్షన్స్ యొక్క ప్రామాణికతను నిర్ధారించే హక్కు బ్యాంకుకు ఉంటుంది.

కార్డ్ సభ్యుని ప్రయోజనాల పరిరక్షణ కోసం మరియు కార్డ్ ఖాతాలో ఏదైనా దుర్వినియోగాన్ని నివారించే విషయంలో మోసం జరిగే ప్రమాదం ఉందని అనుమానం ఉంటే ఆ క్రెడిట్ కార్డును బ్లాక్ చేసే హక్కు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌కు ఉంటుంది. కార్డ్ సభ్యుడు బ్లాక్ చేయబడిన కార్డును ఏ ట్రా న్సాక్షన్/ల కోసమూ ఉపయోగించలేరు మరియు 10 (పది) పని దినాల్లోపు ప్రత్యామ్నాయ కార్డును అందుకుంటారు. ఒకవేళ, మోసం జరిగే ప్రమాదం ఉన్నట్లు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ ముందుగా తెలియజేసిన తర్వాత కూడా,

కార్డ్ సభ్యుడు కార్డును అన్‌బ్లాక్ చేయమని అభ్యర్థిస్తే, కార్డ్‌ను మోసపూరితంగా ఉపయోగించడం లేదా ఇతరత్రా కారణంగా ఆ తర్వాత నివేదించబడే ఏవైనా మోసపూరిత ట్రాన్సాక్షన్స్ కోసం కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ ఏ విధంగానూ బాధ్యత వహించదు.

వ్యాపారి చార్జ్ చేసిన ఏదైనా మొత్తం, అది కస్టమర్ చెల్లించాల్సినది మరియు బకాయి ఉన్నది అయినప్పుడు, అది వివాదాస్పదమైనా లేక కాకపోయినా, కస్టమర్‌కు వర్తించే బిల్లింగ్ సైకిల్ ప్రకారం బ్యాంకుకు ఆ మొత్తాన్ని చెల్లింపు చేయుటకు కస్టమర్ బాధ్యత వహిస్తాడు. దీనికి అదనంగా, బ్యాంక్ చెల్లింపు చేసిన చోట, ఆ మొత్తాన్ని కస్టమర్ నుండి తిరిగి పొందే హక్కు బ్యాంకుకు ఉంటుంది. ఇంకా, ఏదైనా మొత్తం వివాదంలో ఉన్న చోట, కస్టమర్ బిల్లింగ్ సైకిల్ ప్రకారం దానిని చెల్లింపు చేయవలసి ఉంటుంది మరియు వివాదం యొక్క ఫలితం/నిర్ణయం కోసం వేచి ఉండకూడదు. రికవరీ చేయడానికి బ్యాంక్ యొక్క పేర్కొన్న హక్కు మరియు చెల్లింపు చేయడానికి కస్టమర్ యొక్క బాధ్యత చెల్లుబాటు అవుతుంది మరియు కస్టమర్ యొక్క ప్రస్తుత సంబంధం బ్యాంక్‌తో ఆగిపోయినప్పటికీ మరియు/లేదా ఏ కారణం చేతనైనా కార్డ్ సస్పెండ్ చేయబడింది/మూసివేయబడిందనే వాస్తవంతో సంబంధం లేకుండా అది కొనసాగుతుంది.

జీరో లాస్ట్ కార్డ్ లయబిలిటీ: మోసపూరిత కొనుగోలు ట్రాన్సాక్షన్స్ నుండి రక్షణ అందుబాటులో ఉంది, కార్డుదారుడు కార్డును పోగొట్టుకున్నట్లు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌కు నివేదించిన క్షణం నుండి రిపోర్టింగ్ వ్యవధికి 03 రోజుల ముందు వరకు ఇది వర్తిస్తుంది. ఈ కవర్ మోసపూరిత చెల్లింపు ట్రాన్సాక్షన్స్ మాత్రమే చెల్లుబాటు అవుతుంది మరియు దీనికోసం తప్పనిసరిగా FIR కాపీ అందించాల్సి ఉంటుంది. ఈ బీమా కవర్ ATM మరియు PIN ఆధారిత ట్రాన్సాక్షన్స్ కోసం చెల్లుబాటు కాదు.

2017, జూలై 6 నాటి 'కస్టమర్ల భద్రత - అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్ కోసం కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం'పై కాలానుగుణంగా నవీకరించబడిన RBI సర్క్యులర్ రిఫరెన్స్ DBR.No.Leg.BC.78/09.07.005/2017-18 ప్రకారం పైన పేర్కొన్న (i) సందర్భంలో కార్డుదారుడిదే బాధ్యత.

కార్డు పోయినా/దొంగిలించబడినా/దుర్వినియోగం జరిగినా, బ్యాంకు వెబ్‌సైట్‌లో నవీకరించబడిన 'కస్టమర్ ప్రొటెక్షన్ పాలసీ' ద్వారా బ్యాంకు మార్గనిర్దేశం చేస్తుంది, ఇది కస్టమర్ భద్రత - అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్ కోసం కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం'పై RBI జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా రూపొందించబడింది, ఇది కాలానుగుణంగా నవీకరించబడింది. (RBI సర్క్యులర్ – రిఫరెన్స్. DBR. నం. Leg.BC.78/ 09.07.2005/2017-18 తేదీ 2017, జూలై 6)
దయచేసి గమనించండి, మీరు https://www.kvb.co.in/regulatory-disclosures/fair-practices-banking-codes-overview/banking-codes-policies/compensation-policyని సందర్శించడం ద్వారా కస్టమర్ ప్రొటెక్షన్ పాలసీ నోట్‌ను చూడవచ్చు.

G. ఫిర్యాదుల పరిష్కారం మరియు పరిహార విధానం

1. ఫిర్యాదుల పరిష్కారం మరియు ఎస్కలేషన్ ప్రక్రియ

మీరు మా సేవలతో సంతృప్తి చెందకపోతే, మీరు మీ ఫిర్యాదును ఈ క్రింది విధంగా నమోదు చేసుకోవచ్చు

(i) www.kvb.co.in లో "అభిప్రాయం (ఫీడ్‌బ్యాక్)/ఫిర్యాదు ఫారమ్" ని సందర్శించడం

(ii) మా కస్టమర్ కేర్ నంబర్ 1800 419 6500 కు కాల్ చేయడం

(iii) creditcardsupport@kvbmail.com కు ఇమెయిల్ చేయడం లేదా

(iv) హెడ్ - క్రెడిట్ కార్డ్, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, క్రెడిట్ కార్డ్ సెల్, కన్స్యూమర్ బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, ఎల్నెట్ సాఫ్ట్‌వేర్ సిటీ, రాజీవ్ గాంధీ సలై, తిరమణి, చెన్నై - 600113 కు రాయడం.

(v) ఫిర్యాదులను కస్టమర్ కేర్ సెల్, జనరల్ మేనేజర్, ఆపరేషన్స్ డిపార్ట్‌మెంట్, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సెంట్రల్ ఆఫీస్, ఈరోడ్ రోడ్, కరూర్, తమిళనాడు - 639002 కు ఎస్కలేట్ చేయడం.

మాతో మీరు జరిపే అన్ని సంభాషణలలో, దయచేసి మీ కస్టమర్ ID లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ నంబర్ యొక్క చివరి 4 అంకెలను సూచించండి.

ఫిర్యాదుల పరిష్కార విధానం యొక్క విధానం మరియు వేళలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని దయచేసి గమనించండి - https://www.kvb.co.in/regulatory-disclosures/fair-practices-banking-codes-overview/banking-codes-policies/Grievance-redressal-policy

2. ఫిర్యాదుల పరిష్కారం కోసం టైమ్‌లైన్

మీ ఫిర్యాదు బ్యాంకుకు అందిన 30 రోజుల్లోపు పరిష్కారం కాకపోతే, ఆ ఫిర్యాదును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమించిన బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. మీ లొకేషన్ కోసం సంబంధించిన బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వివరాలు శాఖలలో ప్రదర్శించబడతాయి.

3. విజయవంతం కాని/విఫలమైన ట్రాన్సాక్షన్స్ కోసం పరిహార విధానం, ఫిర్యాదు పరిష్కారంలో జాప్యం, ఖాతాను మూసివేయడంలో జాప్యం/పోయిన లేదా దొంగిలించబడిన కార్డులను బ్లాక్ చేయడంలో జాప్యం మొదలైన వాటికి పరిహారం పొందే విధానం

ట్రాన్సాక్షన్ విజయవంతం కానిచో/విఫలమైతే, TAT హార్మోనైజేషన్ ప్రకారం, బ్లాక్ చేయబడిన మొత్తాన్ని 5 రోజుల్లోపు బ్యాంక్ తిరిగి ఇస్తుంది. వ్యాపారి అటువంటి ట్రాన్సాక్షన్స్ క్లెయిమ్ చేస్తే, పరిహార విధానంలో కవర్ చేయబడిన ఫ్రాంచైజ్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ వివాద ప్రక్రియ అనుసరించబడుతుంది.

బ్యాంక్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడిన పరిహార విధానంలో టైమ్‌లైన్ పేర్కొనబడింది మరియు నవీకరించబడింది - https://www.kvb.co.in/regulatory-disclosures/fair-practices-banking-codes-overview/banking-codes-policies/compensation-policy

వ్యాపారి సంస్థకు నిర్దిష్ట సూచన అవసరమయ్యే, తప్పులు కలిగి ఉన్నట్లు కస్టమర్లు నివేదించిన ట్రాన్సాక్షన్స్, కార్డ్ నెట్‌వర్క్‌లు (VISA / MasterCard / RuPay) నిర్దేశించిన ఛార్జ్‌బ్యాక్ నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయి. బ్యాంక్ గరిష్ఠంగా అరవై రోజుల వ్యవధిలో కస్టమర్‌కు వివరణ మరియు అవసరమైతే డాక్యుమెంటరీ ఆధారాలను అందిస్తుంది.

క్రెడిట్ కార్డ్ జారీ చేసినవారు ఏడు క్యాలెండర్ రోజుల్లోపు క్రెడిట్ కార్డ్ క్లోజ్ ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైతే, క్రెడిట్ కార్డ్ క్లోజ్ అయ్యే వరకు జరిగిన ఆలస్యానికి గానూ రోజుకు రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది, క్రెడిట్ కార్డ్ ఖాతాలో ఎటువంటి బకాయిలు లేనప్పుడు ఇది వర్తిస్తుంది..

4. కార్డు జారీచేసిన వారి సంప్రదింపు వివరాలు - కాల్ సెంటర్లు, ఇమెయిల్ ఐడిలు, హెల్ప్‌లైన్, ఇతర ముఖ్యమైన టెలిఫోన్ నంబర్లు

ఇమెయిల్ ఐడి	**creditcardsupport@kvbmail.com**
టోల్ ఫ్రీ నంబర్	1800 419 6500
టెలిఫోన్ నంబర్	044-69045000 (స్థానిక కాల్ రేట్లు వర్తిస్తాయి)
బ్రాంచ్ బ్యాంకింగ్	సమీపంలోని ఏదైనా KVB శాఖలను/హోమ్ బ్రాంచ్‌ను సందర్శించండి

H. డిస్క్లోజర్

ప్రస్తుత వ్యాపార పద్ధతుల ప్రకారం, క్రెడిట్ కార్డ్(ల) కు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని బ్యాంక్ ఎప్పటికప్పుడు ఏదైనా క్రెడిట్ బ్యూరోకు (ప్రస్తుత లేదా భవిష్యత్తు) కస్టమర్‌కు ఎటువంటి నోటీసు లేకుండా వెల్లడించవచ్చని కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు. Credit Information companies (క్రెడిట్ సమాచార సంస్థలు) (CICs) ఆర్థిక వ్యవస్థ యొక్క కార్యాచరణ మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొనే అన్ని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు కస్టమర్ డేటాను CICలతో పంచుకోవాలి మరియు ఈ సమాచారం Credit Information companies (క్రెడిట్ సమాచార సంస్థలు) నియంత్రణ చట్టం, 2005 నిబంధనల ప్రకారం అందించబడింది. దీని దృష్ట్యా, కార్డ్ గడువు ముగిసినట్లయితే, కస్టమర్ క్రెడిట్ కార్డ్(లు) డిఫాల్ట్‌కు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని బ్యాంక్ CICలకు మరియు ఏదైనా ఇతర క్రెడిట్ బ్యూరోకు (ప్రస్తుత మరియు భవిష్యత్తు) బహిర్గతం చేయవచ్చని మేము కార్డ్ సభ్యునికి తెలియజేస్తున్నాం. గడువు ముగిసిన కార్డ్ ఖాతాల విషయంలో చెల్లింపు అందిన తర్వాత డేటా యొక్క ఏదైనా రిఫ్రెష్/అప్‌డేషన్ బ్యాంక్ చెల్లింపు అందుకున్న తేదీ నుండి పక్షం రోజుల వ్యవధిలోపు CICలు/ఇతర క్రెడిట్ బ్యూరోలలో కనిపిస్తుంది. ఫిర్యాదులకు సంబంధించిన సంభాషణ లేదా చెల్లింపుల రికవరీకి సంబంధించిన సంభాషణలు లేదా బ్యాంక్ సముచితమని భావించే ఏవైనా ఇతర సంభాషణల సందర్భాలలో, కార్డ్ సభ్యుడు మరియు బ్యాంక్ ప్రతినిధి మధ్య జరిగే నిర్దిష్ట సంభాషణలను బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు రికార్డ్ చేస్తుందని కార్డ్ సభ్యుడికి తెలియజేస్తున్నాం. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ అక్కడ అందించిన దరఖాస్తు ఫారమ్‌లు మరియు పత్రాలను, ఫొటోగ్రాఫ్‌లతో సహా నిల్వ చేసుకునే హక్కును కలిగి ఉంటుంది మరియు వాటిని తిరిగి ఇవ్వదు.

1800 419 6500
www.kvb.co.in

THE KARUR VYSYA BANK LIMITED
Registered & Central Office:
No. 20, Erode Road, Vadivel Nagar,
L.N.S., Karur - 639 002